# ఉద్యోగం—వివాహం

చదువు పూర్తి అయాక ఉద్యోగం కాకుండా వుండిపోయిన అబ్బాయీ, వ్యక్తురాలయి వివాహం కాకుండా వుండిపోయిన అమ్మాయీ అందరికీ బరువే అన్నారు.


ప్రస్తుతం మగవారికి ఉద్యోగం దొరకడం ఎంత దుర్లభంగా వుందో అలాగే ఆడవాళ్ళకి వరుడు దొరకడం అంత కష్టంగానూ వుంది.

ఉద్యోగం కోసం వెతుక్కునే అబ్బాయి ఒక బుష్‌కోటు, ఒక పేంటూ, మంచివి ఎలాగో కుట్టించుకొని అట్టేపెట్టుకుంటాడు. ఎందుకంటే ఎప్పుడయినా యింటర్వ్యూలకి వెళ్ళినపుడు అవి తొడుక్కోడానికి.

అలాగే పెళ్లికోసం కాచుకూర్చున్న అమ్మాయికి కూడా ఒక జార్జెటు వల్లెవాటూ, ఒక సాటిను పరికిణీ, ఒక వాయిలు జాకెట్టూ కుట్టించి వేరే వుంచుతారు! పెళ్లిచూపులకి ఎవరయినా వస్తే వాటిని ధరింపజేసి ప్రదర్శనానికి నిలబెడతారు.

ఉద్యోగానికి యింటర్వ్యూలు ఎలాటివో — వివాహానికి, పెళ్ళిచూపులు అలాటివి—

"ఏం చదివేవు?"



"నీ క్వాలిఫికేషన్సేమిటి?

"నీ వయస్సెంత?"

యీ విధంగా అబ్బాయిల్ని ఇంటర్వ్యూలలో అడిగినట్టే—

"ఇంగ్లీషు చదివేవా?"

"సంగీతం, అదీ వచ్చునా?"


"వయస్సెంత?"

అని అమ్మాయిల్ని కూడా పెళ్లిచూపుల్లో అడుగుతూంటారు.

ఖాళీలు లేవని ఆఫీసుల్లో పొమ్మన్నట్టే మా అబ్బాయికి ఇప్పట్లో పెళ్ళి చెయ్యమనో మరేదో కారణం చెప్పి తప్పుకుంటూంటారు కొడుకులు గల తండ్రులు.

"అప్పుడే ఫిలప్ అయిపోయినాయండి!" అని ఆఫీసుల్లో అన్నట్టే—

"మా వాడికి మేనరికం ఉందనో, మరో దగ్గిరసంబంధం వుందనో చెప్పి పొమ్మంటారు కొందరు.



"ఫలానా యింతసొమ్ము ముందుగా డిపాజిట్ చెయ్యాలి, తర్వాత ట్రయినింగు అదీ, మా ఖర్చుతోనే జరిపించుకుంటే చూస్తాం." అని కొన్ని ఆఫీసులవాళ్లు చెప్పినట్టే—

"ఫలానా యింత కట్నం. తక్కిన లాంఛనాలన్నీ అచ్చురాలా జరగాలి. అలా అయితేనే మాటాడండి!" అని అంటూంటారు కొందరు పెళ్ళివారు.

వారు కట్టమన్న డిపాజిట్టు సొమ్ముగాని వారడిగిన కట్నాలుగాని ఇచ్చే స్తోమత సాధారణ సంసారులకి వుండదు.

ఈ కాలంలో ఉద్యోగం దొరకాలంటే— గవర్నమెంటు వారిప్పించాలి, లేదా మిగతా ప్రయివేటు కంపెనీలలో దొరకాలి. గవర్నమెంటు ఉద్యోగాలకి దరఖాస్తులు పెట్టడమే గాని దర్శనం దుర్లభం. ఇహ ప్రయివేటు కంపెనీలయితే. అవి కేవలం ఆయా మేనేజర్ల, యిష్టాయిష్టాల మీద, దయమీద, వెళ్ళిన వేళావిశేషం మీద ఆధారపడి వుంటుంది. ఆసమయంలో ఆయనదృష్టి ఏ అభిమానస్తులమీదా పడకూడదు. ఇలాటి విషయాల్లో, ఆ ఆఫీసర్నిగాని, ఆ యజమానినిగాని బాగా తెలిసివుండాలి లేదా తెలిసివున్న వారుండాలి. లేదా చిత్తుగా లంచం యివ్వడానికి, పిలుస్తే డబ్బు పలుకుతూండాలి. లేకపోతే ఎవరయినా బంధువులో మిత్రులో పెద్ద 'గిరీ'ల్లోవుండి పుణ్యంకట్టుకోవాలి. యిటువంటి 'దన్ను'లు బాగావుంటే ఎవడికయినా ఉద్యోగం దొరికేఆశ వుంది.

అలాగే ఆడపిల్లలికి పెళ్ళికావాలన్నా— మొదట కట్నం యివ్వడానికి వేలకివేలు వుండాలి. లేదా ఏ మేనరికమో ఏదో చేతిలో సంబంధం ఉండాలి. యివివుంటే పెళ్ళి జరగడానికి ఆశఉంది.

కాని ఇవన్నీ కుదిరిన అబ్బాయిగాని అమ్మాయిగాని లేకపోవడంవల్లనే ఇప్పుడు ఉద్యోగాలు లేకుండా ఉండిపోయిన అబ్బాయిలూ, మొగుళ్ళులేకుండా ఉండిపోయిన అమ్మాయిలూ ఎక్కువయిపోయినారు.

వారి దురదృష్టానికి చింతిస్తూ సగంచచ్చి తలవంచుకు లజ్జతో బ్రతుకుతున్న యిలాటివారికి, పూర్తిగా విరక్తికలిగించి అవమానపరిచేలోకం, ఆ లోకంతోపాటు ఏం చేసేది లేక, తాముకూడా వారిని కించపరుస్తున్న తల్లిదండ్రులూ కూడ ఉన్నారు.

ఇలా ఉద్యోగం కాకుండా ఉండిపోయిన అబ్బాయిలమీద, వివాహం కాకుండా ఉండిపోయిన అమ్మాయిలమీద జాలిపడడానికి బదులు, వారిని చిన్నబుచ్చుతూ, నానా మాటలూ ఆడుతూ వారికి జీవితంమీదే ఒక నిరుత్సాహాన్ని విరక్తిని ప్రోత్సహిస్తున్నారు కొందరు పెద్దవాళ్ళు. పగలల్లా ఆఫీసులకి తిరిగి ఉద్యోగాలు దొరక్క యింటికివచ్చి చిన్నతనంతో, దుఃఖంతో ఇంట్లో కూర్చుంటే....

"ఫలానా అమ్మాయి చూడు! ఉద్యోగం చేస్తూ కుటుంబాన్ని పోషిస్తూంది! ఆడది నీకన్నా నయం!"

"వాడు—చిన్నప్పటినుండీకూడ ఖాళీగా ఉండలేదు, చదువుకొనేప్పుడు కూడ ఎక్కడో అక్కడ పనిచేసుకుంటూనే వచ్చేడు! ఇంతకీ తెలివితేటలుండొద్దూ! ఒకరిని చూసయినా నేర్చుకోవాలి!"

"నాలిగిటికీ తిరిగి నలుగుర్ని కనుక్కొని వాళ్ళకాళ్ళు పట్టుకోక పోతులా అలా యింట్లోనె పట్టెమంచంమీద పవ్వళిస్తే ముద్ద ఎలా వస్తుంది?"

"తక్కెడానంబట్టి కుటుంబపోషణ చేయమన్నారు ఎలాగోఒకలాగ ఎక్కడోఅక్కడ ఏదోఒకటి చేసి నాలుగురాళ్ళు తెచ్చుకుంటే కదూ! మళ్ళీ యింట్లో అప్పటికి ఏది తక్కువయినా పొక్కడు. నవకాయ పిండివంటలతోనే నైవేద్యం పెట్టాలి? ప్రొద్దుటా మధ్యాహ్నం ఫలహారాలు కావాలి! కొత్త సినిమాలకి మొదటిరోజే విజయం చెయ్యాలి! ఇవన్నీ ఎలా వస్తాయి? తేలేనివాడికి తిండెక్కువట!"

ఇలా యింట్లో నానామాటలూ అంటూ మనశ్శాంతి లేకుండా చేస్తూవుంటారు. యిహను బయటికివెళితే—బంధువులు, మిత్రులు, వాళ్ళు వీళ్ళు ఏమిటి—అవసరం వున్నవాళ్లూ లేనివాళ్లూ కూర్చుండి పరామర్శిస్తారు వాళ్ల కదొక సరదా!

"అదేమిట్రా యింకా వుద్యోగం లేకుండా తిరుగుతున్నావు? ఎక్కడో అక్కడ బుర్ర దూర్చలేకపోయావా?"

"మీనాన్న కెంతమంది ఉద్యోగాల్లో ఉన్నారు కదా, ఒకర్ని వేయించలేక పోయారా? మనకి గర్వం అయితే యెలా కుదురుతుంది? ఎవర్నినో ఒకళ్ళని ఆశ్రయించాలి మన అవసరంబట్టి!" అని కొందరు.

"ఫలానావాడగ్గర కొలీలు వున్నాయట వెళ్ళి ఓ ముక్క తగల్చకూడదా. నాలుగు వైపులా రాళ్లు విసిరితే ఏదయినా తగులుతుంది" అని మరికొందరు.

"ఏదీ చాతకాకపోతే ఏదయినా వ్యాపారంలోకి దిగు" అని మరికొందరూ అంటూంటారు. ఇలాంటి సిగ్గుచేటు మాటలన్నీ వింటూ వ్యక్తిత్వాన్ని చంపుకొని పడివుండాలి.

ఈవిధంగానే ఈడొచ్చి పెద్దదయిన అమ్మాయి పెళ్లికాకుండా కొన్నాళ్లు వుండిపోతే ఇంట్లో మొట్టమొదట ఆమె తల్లికి బద్ధకం లావవుతుంది. చిన్నపిల్లల బట్టలు ఆసిలే ఉతకాలి. వాళ్ళని ఎత్తుకోవాలి, ఆడించాలి, వండాలి, నీళ్లు తేవాలి, తమ్ముళ్లకీ, అన్నలకీ, చెల్లెళ్ళకీ తలలుదువ్వి సేవలు చెయ్యాలి. అక్కయ్యలెవరయినా వుండి పురుళ్ళకి వస్తే వాళ్ళకి కాళ్లు పట్టాలి!

ఎవరికయినా పెళ్లిళ్లు అవుతున్నాయంటే—"అందరికి నిక్షేపంలా పెళ్ళిళ్ళు అవుతున్నాయి. దీనిరాత ఇలా కాలుతూంది! ఇంకా ఎన్నాళ్లుండాలో?" అంటూంటారు.

పెళ్ళిసంబంధం విషయాలచర్చలు ఇంట్లో తల్లీ తండ్రీ మధ్యనువస్తే వాళ్ళ చికాకులో ఎన్నో తలవంపుమాటలు దొర్లుతూవుంటాయి. అవి ఒక్క ఆడవాళ్ళే వింటూ భరించగలరేమో అనిపిస్తుంది.

"ఈ ఆడపిల్లలు పుట్టడం కాదు గాని గుండెలమీద కుంపటిలా ఉంటుంది. యిల్లు నాశనమవుతూంది. ఎంత వెతికినా ఒక్కడూ దొరకడు, ఇదా పెద్దదయి కళ్ళమీద కూర్చుంది! ఇవాళ వీళ్ళని యే రాత్రో నూతులో తోస్తే, పీక పిసికో చంపి నేనూ చావాలి! అంతకన్నా దారి కనబడలేదు. నలుగురులోనూ చిన్నతనం, అవమర్యాదా! ఆడపిల్లా — అప్పుతెచ్చిన సొమ్మూ ఎన్నాళ్ళుంటే అంత నష్టం!"

"అయినా పెట్టిపుట్టొద్దూ! దీని యీడువాళ్ళు ఎక్కడచూసినా చూడముచ్చటగా పిల్లల తల్లులయి హాయిగా కాపరాలు చేస్తున్నారు. ఆ రోజా కలిసిరాకుండా ఉంది భగవంతుడా!"

"పోనీ ఎవడినో ఒకడిని చూసి ముడిపెట్టి మనబాధ్యత తీర్చుకుందాం అంటే, ఎక్కడికి వెళ్ళినా, ఎవరిని అడిగినా వేనవేలు కట్నాలు గావాలి! అమ్మాయి అందంగా ఉండాలి! కట్నాలు మాటాన్ని కట్నాలు కుచ్చితంగా ఉండాలి! లాంఛనాలు లావుగా జరగాలి! ఇవతలవాళ్లు మట్టికొట్టుకు తిరిగినా బాధలేదు. బేసిక్ ట్రెయినింగు మాష్టరికైతే వెయ్యికిలోపు, అయిదు వందలకి పైనా, స్కూలుఫైనలు పాసయి ఉద్యోగం లేకుండా ఉంటే వెయ్యినూటపదహార్లు, ఉద్యోగం ఉంటే ఆ ఉద్యోగాన్నిబట్టి రెండువేలకి తక్కువకాకుండానూ కావాలి! మెట్రిక్యులేషన్‌కి పైని ఎన్ని క్లాసులు ఎక్కువ చదివితే అన్నివేలు చదావుపడుతుంది. అందులో తీసుకున్న గ్రూపుల్నిబట్టికూడా కట్నాల రూపాలు మారుతూంటాయి. ఇదెవడితరం?"

ఇలా అంటూంటారు. ఆ అమ్మాయి కొత్తమంచిచీర కట్టుకొని నీటుగా ఉండాలని చూస్తేచాలు:

"బావుందమ్మా! ఈడొచ్చినదానివి సిగ్గు లేదూ? అలా సింగారించుకుని ఊరేగితే నలుగురూ ఏమంటారు? పెళ్లిపెటాకులు అవవలసినదానివి?" అని విరగబడతారు.

ఇలాంటి మాటల్తో నిత్యం తల వంచుకొని ఎక్కడికీ వెళ్లకుండా సరదాగా వుండకుండా అలాగే సిగ్గుపడుతూ ఇంట్లోనే ఉండాలి.

ఇలా అందరిమూలంగా మాటలు పడడానికి, ఆ అబ్బాయి గాని ఆ అమ్మాయిగాని చేసిన దోషం ఏమిటి? వాళ్ల తప్పేమిటి?

వీళ్లెందుకూ పనికిరానివారా? శక్తిలేక వుండిపోయినవారా? కాదు తమలో 'చాన' వుండీకూడా దానిని బహిర్గతం చేసే అవకాశాలు లేక, ప్రోత్సాహం లేక తగిన దన్ను సహకారం సహాయం లేక నిక్షిప్తమయిన నిధుల్లాగ వుండిపోతున్నారు.

మధ్యతరగతి ఉద్యోగం సంపాదించుకొని, సాధారణ జీవితం గడపడానికి కావలసిన చదువు చదువుకున్నారు. అంతకన్నా ఎక్కువ ఆశకూడా లేదు కాని, అది పూర్తి చేసి ఎన్నాళ్ళయినా ఉద్యోగాలంటూ పుట్టడం లేదు, ప్రయత్నలోపమూ లేదు. యిది ఆ అబ్బాయిల చేతగానితనమా?

యవ్వనం వచ్చింది. వ్యక్తురాలయి వివాహానికి తగివుంది. కేవలం దేవలోకాల్లోంచి దిగిన అప్సరసలు కాకపోయినా రాక్షస లోకంలోంచి మాత్రం దిగబడినవారు కాదు. ఏదో మధ్యనున్న మానవలోకపు కన్యలు భర్తతో కాపురంచేసే యీడువచ్చినా అనుభవించదగ్గ అందం వున్నా వరించదగ్గ వయస్సు వున్నా రజస్వల అయి మూడు నాలుగేళ్లయినా వరుడు దొరకడం లేదు; కళ్యాణం కలిసిరావడంలేదు. యిది ఆ అమ్మాయిల తప్పా?

శక్తి చాలక అబ్బాయిలకి పైచదువులు చెప్పించలేరు.

తాహతు లేక అమ్మాయిలకి గొప్ప సంబంధాలు తేలేరు, రావు. యిది వాళ్ల పొరపాటా?

ఎక్కడయినా ఎవరయినా ఉద్యోగమిస్తామంటే— మొదటి ఒకటి రెండు నెల్లూ వుత్తినే పనిచేయడానికి కూడా యీ వుద్యోగం లేనివాళ్లు తయారు. తమ వ్యక్తిత్వంలో వున్న గౌరవాన్ని చంపుకొని చేసే పనికి సరిఅయిన ప్రతిఫలం యిస్తున్నారో లేదో అయినా ఆలోచించుకోకుండా ఎంతో కొంతజీతానికయినా ఒప్పుకొని పనిచేయడానికి వారు తయారే. ఉద్యోగం సంపాదించడానికి ఎన్నివిధాల ప్రయత్నించాలో ఏటిమూలంగా అవుతుందో అన్నీ చేసి చూస్తారు. కాని పరిస్థితులవల్ల లభించక పోతే వాళ్ళేం చేస్తారు? దబాయించి ఏ ఆఫీసుల్లోకో పోయి పని చేసెయ్యలేరు కద!

అలాగే ఆడపిల్లలు కూడా! వాళ్లేమి

# ★ ఉద్యోగం...వివాహం ★

జమీందారుల బిడ్డల్ని పెళ్ళాడతామని పట్టు పట్టలేదు! చిన్నవాడు, రూపసి, గుణవంతుడు అయితే చాలని అనుకుంటారు. అదీ పైకి అనరే. అనరు.

పెళ్ళి చేసుకుంటుందికి కట్నాలు అడుగుతూంటే వాళ్ళేం చేస్తారు? అవన్నీ పెద్దవాళ్ళు పెట్టుకున్నవే. తన తమ్ముళ్ళకి అన్నలకీ కట్నాలెందుకు పుచ్చుకుంటున్నారు? మరి తమకి యిచ్చేటప్పటికే ఎందుకేడుస్తారు? కట్నం యివ్వలేకో మరి వేని చేతనో పెళ్ళి చెయ్యలేక తమని తిరిగి నిందించడం ఎందుకు? పిల్లని చూస్తామని ఎవరయినా వస్తే ఆ పెళ్ళి చూపుల్లో సిగ్గు, లజ్జ విడిచి, అభిమానం చంపుకొని బొమ్మలాగ ఎదురుగుండా వెళ్ళి నిలబడతారు. కొందరు పాడమంటారు, అనవసరంగా ఎన్నో ప్రశ్నలు వేస్తారు. వీటన్నిటికీ అడ్డు చెప్పకుండా మనసును చంపుకొని అలాగే చేస్తారు. అంతకన్నా ఏం చెయ్యగలరు? ఎవ్వరూ ముందుకివచ్చి వివాహం చేసుకోరు! ఇంక తను స్వతంత్రించి ఎవరినో ఒకరిని పెళ్ళాడలేరు కద! అంచేత వీరికి వివాహం కాకపోయిందంటే వీరిలో ఏం తప్పుంది?

పైకి వారు అలా వున్నా వారి మనసుల్లో వారి దురదృష్టమూలంగా ఎటువంటి అశాంతి వుంటూ వుంటుందో?

"చదివిన చదువు వృథాపోతుందా? మరి ఉద్యోగం దొరకదా? తనలో నిజంగా తెలివితేటలు లేవా? తన కొఅదృష్టం లేదా? తనొక్కతే యిలా ఎందుకూ పనికి రాకుండా అందరికీ బరువయిపోయినాదా? ఎన్నాళ్ళీలా రోజుల్ని చంపుతూ? సంపాదించే శక్తివచ్చి కూడా తండ్రి అర్జనమీద వుండి గడుపగలను? తనకయినా ఉద్యోగం అయితే తన చెల్లెళ్ళకి ఎక్కువ కట్నం యిచ్చి పెళ్ళి చేయగలిగి వుండునేమో! తన జీవితం యిలా ఎందుకూ పొందకుండా పోవలసిందేనా?" అని ఉద్యోగం లేనివాళ్ళు సదా విచారిస్తూ వుంటారు.

అట్లాగే పెళ్ళికాని అమ్మాయిలు కూడా శోకంతోనూ చిన్నతనంతోనూ,

"ఈ యీడులో నాతోటివాళ్ళు ఎంత సుఖంగా వున్నారు? తన వయస్సంతా యిలా వృథా పోవలసిందేనా? ఎందరు పిల్లలతో భర్తలతో హాయిగా వున్నారు. తనలో ఏలోపం వుందని పెళ్ళికాలేదు? కట్నం యివ్వనంతమాత్రంలో డబ్బు లేనంత మాత్రంలో వివాహం కాదేకాదా? తనొక్కర్తే యిలాంటి అభాగ్యురాలా? తనకే ఏల యీ దురదృష్టం? మరి తనకు సుఖపడే యోగ్యతలేదా? పెళ్ళికాదా? ఆ భగవంతుడు యింత తొందరగా ఎదిగేటట్టు ఎందుకు చెయ్యాలి? తన అన్నలకి ఉద్యోగాలవుతే యింతవరకూ రాకుండా యింతో అంతో కట్నం యిచ్చి ఎలాగో తనని పెళ్ళిచేసి పంపించి వేదురే! యిలా పెళ్ళి కాకుండా యిలా పుట్టింట్లో తల్లికి తండ్రికీ, అందరికీ అయిష్టమయి ఎన్నాళ్ళిలా వుండగలను?" అని అనుకుంటూంటారు.

వాళ్ళ వికలమయిన మనసులని ఎవరూ ఓదార్చేవారుండరు, సరికదా మరింత అవమాన పరచడానికి కించపరచడానికి చూస్తూంటారు.

యిలాంటివారిని ప్రతినిముషం ఏదో ఒక నెపం పెట్టి అపహాస్యం చేస్తూండడం, తల్లిదండ్రుల పొరపాటు. ప్రతిచోట పలకరిస్తూ చిన్నబుచ్చుతూండడం పైవాళ్ళ పొరపాటు. వారి సున్నితమయిన మనస్సులు పాడయి విపరీతమయిన పనులకి, పరిస్థితులకి దారి తీస్తాయి.

ఆదినుండి అంతంవరకూ సోమరిపోతులయి తమలోవున్న జ్ఞానాన్ని కూడా తెలుసుకోలేని, పనికిరాని వాళ్ళయితే తల్లిదండ్రులే కాదు ఎవరేమన్నా అనొచ్చును గాని, ఒక స్థాయికి పోయి స్వంతంగా స్వతంత్ర జీవనానికి శక్తి సంపాదించుకొని- అవకాశాలు లేక, వినియోగించలేక సమాజంలో వున్నవారిని మాత్రం ఎవరయినా ఏమన్నా అన్నారంటే అది కేవలం అన్నవారితప్పే. ఆధారాన్ని చూసి ప్రేలాడమంటే అర్థముందిగాని ఆకాశాన్ని చూసి ప్రేలాడమంటే శక్యమా?

చదువుకొని ఉద్యోగం దొరక్క వుండిపోయినవాళ్ళు, యుక్తవయస్సు వచ్చి, అందం వుండి, కట్నానికి డబ్బులేకో మరెందుకో పెళ్ళికాక వుండిపోయిన వాళ్ళూ ప్రస్తుతమూ, ఆప్తులకి, బంధువులకి, స్నేహితులకి, లోకానికి, కడకి తల్లిదండ్రులకి కూడా ప్రత్యేకంగానూ, అదోవిధంగానూ పైకి తేలిపోయి కనబడుతున్నవాళ్ళు అందరికీ వీళ్ళు మోయలేని బరువు మానలేని రోత అయినారు. ఒకొక్కప్పుడు అతీతమయిన మాతృప్రేమకి అలభ్యమయిన పితృవాత్సల్యానికి దూరమవుతున్నట్టు గూడా కనిపిస్తుంది. పిల్లలెలాంటివారయినా తల్లిదండ్రుల ప్రేమ ఎప్పుడూ ఒక్కలాగే వుంటుందన్నది ఒక సిద్ధాంతమే గాని వారి సహజమయిన ప్రేమ పరిస్థితులవల్ల ఏమయిపోతూందో అర్థం కావడం లేదు. వాళ్ళు రోజూ ఆడే మాటలు బట్టి తక్కువ చూస్తూంది అనుకోక తప్పదు. వాళ్ళ పరిస్థితులబట్టి, విసుగుబట్టి, నిరాశబట్టి, వీటన్నిటి బట్టి చూస్తే తల్లిదండ్రులు కూడా వారిని ప్రేమించలేరేమో అనిపిస్తుంది. అది వారి ధోరణిలోనే ధ్వనిస్తూంది.

పైవాళ్ళముందు తల్లిదండ్రులు పిల్లల్ని పొగడడం, శ్రేయస్సుకోరదంటారు. యిలాంటి నమ్మకాలవల్ల 'ఏదోలే వాడికేం తెలుసు చిన్నవాడు!' అని అంటూండడం అలవాటు. ఆపిల్లలో నిజంగా శక్తివుంటే యిలా అనడంలో అర్థంవుంది—'పిల్లలని పొగుడుకుంటారా?' అని పయివాళ్ళు అనుకోవచ్చు. కాని ఏ 'చావా' లేని స్వరూపాలని కూడా పయివాళ్ళముందు అలాగే అంటే—వున్నదున్నట్టు చెప్పడం అవుతుంది. అలా అయినపుడు ఆపిల్లలు ముఖ్యంగా పైవాళ్ళకి అతి సులువుగా లోకువ అయిపోతారు. వాళ్ళకి ఎలాగూ లోకువే.

ఇంకొందరు ఎలాంటివారంటే—వారిలో చాకచక్యం, శక్తి అన్నీ వున్నా—అవి కనబర్చే మార్గంలేక అలాగే వుండిపోతారు. యిటువంటి వారే-చదువుకున్నా ఉద్యోగం దొరకని వారు, అన్నీ వున్నా పెళ్ళికాని వారున్నూ. యిటువంటి వారిని పైవాళ్ళ ముందు ఏమీ అనకూడదు. పొగిడేరూ అంటే వాళ్ళలో పైకి కనబడే గొప్పతనం ఏమీ లేదు. పొగడకుండా—హీనంగా చెప్పేరూ అంటే వాళ్ళేమీ తెలివితక్కువ వారు కారు. దద్దమ్మలు కారు. అంచేత యిలాంటివారిని ఏమీ అనకుండా వూరుకోవడం ఉత్తమం.

'జ్ఞానం వచ్చేవరకూ పిల్లల్ని పెంచేం, యింక బాధ్యతంతా వాళ్ళదే' అన్నట్టు ప్రస్తుతం యీ పెద్దలు ప్రవర్తిస్తున్నారు. మేకపిల్లకి స్వభావమయిన స్వతంత్రం యివ్వబోయి దానిని అడవిమధ్యకి జాగ్రత్తగా తీసుకుపోయి క్రూరమృగాలున్నచోట విడిచి 'యిదిగో నీకు స్వాతంత్ర్యమిచ్చేను. యిష్టం వచ్చినట్టు విహరించు' అని అన్నట్టుంది. యిలా కూడదు. వాళ్ళు ఉత్కృష్టంగా బ్రతకడానికి మార్గాలు చూపాలి. సరిఅయిన వాతావరణం ఏర్పరచాలి! ఒక ఆదర్శం చూపి అది పొందేవరకూ సహకరించాలి! అప్పుడా వ్యక్తి దానిని వుంచుకోనక పోతే-ఏమయినా అనవచ్చును. యివేవి చెయ్యకుండా కొంతవరకూ చదువు చెప్పించి తమభారం తీరిపోయిందని—ఆ పిల్లలకి—దూరంగా వున్న హరివిల్లును చూపెట్టి అది ఎక్కుపెడితే మబ్బుల కన్నెలని నీకిచ్చి పెళ్ళిచేస్తారని చెప్పడం భావ్యంకాదు. అలా వదిలేసిన వాళ్ళు, కాళ్ళూ చేతులూ ఆడక కొట్టుకుంటూంటే వారిని గుయ్యబట్టి నిందించడం ఆ పెద్దల తప్పుగాని ఆ పిల్లల తప్పు కాదు.

(47-వ పేజీ చూడండి)

# ★ ఉద్యోగం....వివాహం ★

(40-వ పేజీ తరువాయి)

అలాగే పాఠశాలలూ విశ్వవిద్యాలయాలూ—ఏదో ఎవరియిష్టమొచ్చిన చదువు, ఆశలేని చదువు, జీవితానికి ప్రయోజనంలేని చదువు చెప్పి, అచ్చువిడిచి వదిలిన గొడ్డురీతిగా వదిలి నీ త్రోవ నువ్వే చూసుకో అంటే లాభంలేదు. ఆ విజ్ఞానం ఎంతవరకూ అంటే—'గోడకి నిలువునా వ్రేలాడగట్టబడి వున్న ఆఫ్రికా మేపును చూపుతూ—"నైలు నది ఆఫ్రికా మధ్యలోనున్న విక్టోరియా సరస్సులో పుట్టి ఆఫ్రికా శిరస్సు మీద నున్న యీజిప్టు దేశముగుండా ప్రవహించి అచ్చట సముద్రంలో కలుస్తూంది" అని గురువుగారు చెబితే—ఒక కుర్రవాడు టక్కుమని లేచి—"ఏమండీ మేష్టారూ! నీరు ఎల్లప్పుడూ మీదనుండి క్రిందకు ప్రవహించునుగదా? మరి యీ నైలునది మధ్యలో వున్న విక్టోరియాలో పుట్టి నెత్తి మీద నున్న సముద్రంలో ఎలా కలుస్తున్నాదండీ? క్రింద నుండి మీదకి నీరు ప్రవహించగలదా?" అని అడిగేడట.

అప్పుడా గురువుగారు ఏమనాలో తెలియక, వాడిని పిలిచి మేపుని నేలమీద పరచి భూమి యిలా వుందిగాని గోడకి వ్రేలాడి లేదురా! యిప్పుడు చెప్పు! అని అనవలసి వచ్చిందిట!

అందుచేత తల్లి దండ్రులయినా, పెద్దలయినా, ప్రభుత్వమయినా ఏ ఆశయంతో చదువుతాడో ఆ ఆశయం తీర్చడానికి, అది జీవితానికిఉపకరించడానికి ప్రయత్నించాలి. తగినంత పాత్రని నిర్ణయించుకోనకండా ఎక్కువ బియ్యం ఉడకేస్తే—పొంగి పైకిపడక ఏమౌతాయి? పడిన వాటిని పనికిరావని ఎత్తి అవతల పారబోయడమంత తెలివితక్కువతనం వేరే వుందా?

జంతువుల్లో—కోయిలగ్రుడ్లని కాకి—బాతు గ్రుడ్లని కోడి పొదుగుతూ పిల్లలని చేస్తూ వున్నాయి. తెలిసో తెలియకో, ఏదో విధంగా మరొక జాతివాటినయినా ఆదరించి వాటివిధి అవి నిర్వర్తిస్తూ వున్నాయిగాని మనుష్యుల్లో మెదడు పనిచేసే స్వజాతి మీద, స్వంత మనుష్యుల మీద విభేదం, అసహనం, యీర్ష్య, అవమానం, కలుగ జేస్తూంది విశేషించి తల్లిదండ్రులే తమ పిల్లలని న్యూనత పరచడం చాలా వింత.

కాల మాన పరిస్థితులవల్ల దురదృష్టంవల్ల ఉద్యోగం దొరక్క కుమిలిపోతున్న అబ్బాయిలని, సతతం, మనసును నొప్పించి విరక్తి కలిగించే అవమానపు మాటలు, యింట్లో తల్లి దండ్రులూ, పైన లోకం, చూపించే అనాదరం. చాలా అన్యాయం.

అలాగే ఆడపిల్లలు పెద్దవాళ్ళయినా పెళ్ళి అయినంతవరకూ పుట్టింటో వుండడం కొంచెం ఆలస్యం అయితే అందరికీ బరువయిపోతున్నారు. యింట్లో తల్లీ తండ్రే సూటిపోటీ మాటలాడుతూ వుంటారు. గాని—ఆ పిల్లగాని, ఆ అబ్బాయిగాని ఆ సమయం వచ్చేవరకూ తల్లిదండ్రుల యింటో ఎందుకు గౌరవంగా వుండకూడదు? ఎందుకు పరాయివాళ్లలాగ చూడబడాలి? యిలాగని గట్టిగా అంటే—"ఏ తల్లీదండ్రీ అలా చూస్తున్నారు పిల్లల మీద ప్రేమ నీకేం తెలుసు? కన్నాక ఆపాటి అంటే పడకూడదా! అలా అన్నందువల్ల మాకు అభిమానం లేదా? అలాగైనా భయం చెప్పకపోతే చేసే ప్రయత్నాలు కూడా చేస్తారా?" అని అంటారేమోగాని, ఆ మాటలు వారి మృదువయిన హృదయాలకి నాటి, చెరపరాని చెక్కడాలుగా మారి, ఒక అధైర్యం, ఒక భయం ఒక చేతగాని తనం, ఒక విరక్తిని పెంపొందించి ఎన్నో అవినీతి పనులకి, మొండి ధైర్యానికి, ఆత్మహత్యలకి కూడా దారి తీస్తూ వుంటాయి.

అందువల్లనే ఎంతో మంది వయసొచ్చి దురదృష్టం వలన పెళ్ళిళ్లు కాక, యింట్లో వుండిపోయిన ఆడవాళ్ళూ, చదువుకొని పని చేయగలిగే జ్ఞానం శక్తివుండి కూడా, అవకాశాలు లేక, సోమరిపోతుల్లా పైకి కనబడుతూ, వుండిపోయిన మగవాళ్ళూ లోకం బాధ, యింట్లో తల్లిదండ్రుల సహించతరంగాని పోరున, పడలేక ఎక్కడా ఆదరం ఆధరవూ లేక బాధ పడుతూ ఏడుస్తున్నారు! ఎంతో మంది నూతుల్లోనో, చెరువుల్లోనో పడి చస్తున్నారు. ఎంతోమంది లేచి పారిపోతున్నారు. ఎంతోమంది విషాలు తిని ప్రాణం వదులుతున్నారు. ఎంతోమంది రైళ్ళ కింద బుర్రలు పెట్టి హీనంగా చస్తున్నారు.

మనఆత్మలో ఆత్మ, మనశరీరంలో శరీరం, మనఅంశలో అంశ, మనలోమనం—మనలో సగం—అయిన పిల్లల బాగు ఎవరు కోరుతున్నారు అన్న అనుమానం కలుగుతూంది. మన శరీరంలో ఒక భాగానికి ఆపద కలిగితే మనకంతకీ బాధే—అలాగే మన అంశ అయిన పిల్లలకి ముప్పువస్తే అది మనకి కాదా?

చిన్నతనం నుండి ముద్దుగా పెరిగి, ఎన్నో ఆశయాలతోనూ, ఎంతో ఆనందంతోనూ, అందంతోనూ పెరిగిన అమ్మాయిలని, పెద్దవాళ్ళయితే, వారిని ఎన్నాళ్ళుంచుకుంటాం అంటూ ఆ సమయానికి ఎవడూ కనబడితే వాడికి అంటగట్టి మా బాధ్యత తీరింది అని సంతోషించడం, ఆ వ్యక్తి ఎలాంటివాడో, వంశం, గుణం, గౌరవం, ఆరోగ్యం, చదువూ వున్నవాడో కాడో ఆలోచించకుండా 'మగవాడు' అన్నవాడికి యిచ్చి పెళ్ళిచేసి ఆ తర్వాత తమ కన్నకడుపు యొక్క జీవితాన్ని ఆలోచించకుండా 'మా పిల్లకి పెళ్ళి చేసేశాం' అని చెప్పుకుంటూ తిరగడం, చదువుకొని ఆ చదువుకి తగ్గ ఉద్యోగము సాధించి గౌరవంగా బ్రతకచూచే అబ్బాయిలని కొద్దిగా ఆలస్యం అయితే


## తెల్లవెంట్రుకలుండవు

(GOVT REGD).

రంగులనుచూచి మోసపోవద్దు. అది తాత్కాలికము. మా సువాసన "మన్ మోహిని హేర్ ఆయిల్" అనేక వనమూలికలతో ఆయుర్వేద పద్ధతిలో తయారైనది. 60 సం॥ల వయస్సువరకు వెండ్రుకలను నల్లగా వుంచును. ఇదిగాక మెదడుకు చల్లదనము యిచ్చును. ఉన్మాదము, తలనొప్పి వగైరా జబ్బులు రానీయదు. జ్ఞాపకశక్తిని కంటిచూపును వృద్ధిచేయును. కొద్దిగా నెరసివుంటే ఒక సీసా రు. 5-0-0. 3 సీసాలు రు. 12-0-0. సగము నెరసివుంటే ఒక సీసా రు. 6-0-0. 3 సీసాలు రు. 16/- పూర్తిగ నెరసివుంటే ఒక సీసా రు. 7/- లు 3 సీసాలు రు. 18/- లు పని చేయలేదని ఋజువుపర్చిన పూర్తి సొమ్ము వాపసు చేయబడును. కోరినవారికి సూచీ.

GENERAL LABORATORIES,
(P. W) P. O. Rajdhanwar (H. Bhag.).


అతని దేశభక్తికీ, రాజభక్తికీ మెచ్చి అతణ్ణి మా సర్వసైన్యాధిపతిగా చేస్తున్నాము." అన్నాడు.

యీ చర్యకు కినిసిన వారికంటె సంతసించినవారే ఎక్కువమంది. తర్వాత సర్వసైన్యాధిపతిగా దేశానికి అమూల్యమైన సేవజేశాడు వంగ్. అతడు ఎప్పుడూ తనకంతటి ఉజ్వల భవిష్యత్తును ప్రసాదించిన చూమ్యాను, మణిని మరచిపోలేదు—అతని మరణానంతరం ఆ మణి కూడా మాయమైపోయింది. అంతే.

★

# ఉద్యోగం ... వివాహం


'ముష్టి అయినా ఎత్తి డబ్బు తే' అని శాసించడం అన్యాయం కాదా!

కేవలం యిందులో తల్లిదండ్రులదే పొరపాటనలేము. పరిస్థితులవల్ల పెళ్ళిళ్ళు చెయ్యలేక పోవచ్చు. ఎన్నో యిబ్బందులు వుండవచ్చు, చికాకు, నిరాశ, విసుగు, వీటివల్ల మనశ్శాంతి నశించి, పిల్లలమీద కోపం రావచ్చును. కాని అది వారి తప్పు ఎలాగయితే కాదో అలాగే ఆ వుద్యోగం దొరక్కపోవడంగాని, ఆ పెళ్లిళ్లు కాకపోవడంగాని, ఆ పిలల తప్పుగాదని గ్రహించాలి.

పెళ్లి కాకుండా వుండిపోయిన అమ్మాయిలు, ఉద్యోగం కాకుండా వుండిపోయిన అబ్బాయిలు యింట్లో వున్నట్టయితే వారిని ఎత్తిపొడవకూడదు. నిందించకూడదు. చికాకు కలిగించకూడదు, వారి సమక్షంలో గాని, పరోక్షంలో గాని ఏమీ అనకూడదు. అలా అనడమే వారి పొరపాటు. వారిమీద—"మనపిల్లలు" అన్న అభిమానంవుంటే—పెళ్ళిళ్ళు పక పోయినా, ఉద్యోగాలు దొరక్కపోయినా ఆ అదృష్టం కలిసివచ్చేవరకూ కిక్కురుమనకుండా పోషించాలి. లేదా—మీకూ మాకూ సంబంధం లేదని తగిలేసి వాళ్లపూసు ఎత్తకుండా వుండాలి.

కాబట్టి చదువుకుని ఆ చదువుని వినియోగపరచి జీవించే శక్తి వున్నా దోహదం లేక ఒకళ్ళమీదే ఆధారపడి వుండిపోయిన అబ్బాయిలని, యుక్తవయస్సు వచ్చి, ఆనందం కలిగించే అందం వుండి, కాపురంచేసే ఈడు వుండి, పెళ్ళికాక విధిలేక వుండిపోయిన అమ్మాయిలని వారి తల్లిదండ్రులుగాని, లోకంలో పైవాళ్ళుగాని ఏ కారణంచేతనయినా కించపరుస్తూ ఎత్తిపొడుస్తూ వారి మనస్సులు నొప్పించారంటే, ఆ పెద్దలకి జ్ఞానం లేదన్నమాటే. ఆ తర్వాత వీధి ఎక్కి వచ్చి, ఆ నిర్భాగ్యులే ఓ అఘాయిత్యానికి ఒడిగట్టుకున్నా జీవితాంతం దుఃఖించడం తెలివితక్కువతనం.

ఇది యిలా వుండగా—ఉద్యోగాలలో ఖాళీలు వుంటూనే వున్నాయి. ఉద్యోగాల కోసం ఖాళీగా వుంటూనే వున్నారు. పెళ్లి కాని యువకులు వుంటూనే వున్నారు. వివాహానికి కాసుకూర్చున్న యువతులు వుంటూనే వున్నారు. అన్నీ వున్నాయి—అయిదో తనమే లేనట్టుంది. యువకులకి వుద్యోగాలు ఎందుకొక్కలేదో యువతులకి వివాహం ఎందుకొక్కలేదో అందరికి తెలుసు. అయినా వారిని నానామాటలూ ఆడుతూండడం ఆశ్చర్యం. వీటికి కారణాలు తెలుసుకోక పోవడమే అన్నిటికీ కారణం. ★



బ్రాంచీలు: హైదరాబాదు & విజయవాడ

## క్షత్రియ మహిళ

[24 వ పేజీ తరువాయి]

ఇచ్చింది. అయినా చందనసింహుని కనుమానం తీరలేదు:

"తనదగ్గర ఈవివాహం మాటే తలపెట్టవద్దని అది అనేకమారులు కసిరికొట్టింది. తీరాతొందరపడి మాట ఇస్తే..."

"మీ కొఠియమేమీ అక్కరలేదు! మొట్టమొదటినించీ దాని కీసంబంధం ఇష్టమే! అయితే నీ అభిజాత్యానికీ, తన అభిమానానికీ కట్టుబడి అలాగ కసరికొట్టింది అంతే!"

"అది నీతో ఎప్పుడైనా ఆమాట చెప్పిందా!"

చందనసింహుని భార్య ఆమాట విని విరగబడి నవ్వింది:

"అయ్యో! అది నోరువిడిచి మనతో చెబుతుండిటండీ! దాని మనస్సుమాత్రం నాకు తెలియదా?"

"అయితే నాతో ఆమాట మొదటే ఎందుకు చెప్పావుకావు?"

"చెప్పినవన్నీ చెల్లించాదు గనకనా? ఇక ఇది కూడా చెప్పడానికి! లేవండి రాణా వారప్పుడే వస్తున్నట్లున్నారు!"

ఆ పూట హీరా హారసింహుల వివాహం యథావిధిగా స్థిరపడింది.

ఆ సాయంత్రం హీర విసిరిన వడిసెల రాయి చిత్తూరుకోట గోపురంపై ప్రతిష్ఠించిన సువర్ణకలశానికే తగిలింది. అది అరగడియవరకు ఘంగని మారుమోగింది! ★

## ధనగుప్తుని యుక్తి

(44-వ పేజీ తరువాయి)

అతను మెల్లగా లేచి "ఇక్కడే వుండు! నేను బయటకు వెళ్లివస్తాను. నేను తిరిగి వచ్చి యే సంగతీ చెబుతాను! నేను వచ్చేవరకు యెక్కడకూ వెళ్లకుండా, యిక్కడే వుంటావుకదూ!" అన్నాడు.

"సరే! వెళ్లిరా! నీవు వచ్చేవరకు యిక్కడే వుంటాను. త్వరగా వెళ్ళి వెంటనే వచ్చేయ్!" అన్నది లక్ష్మీదేవి.

ధనగుప్తుడు లేచి మెల్లగా బయటకు వచ్చాడు. అలా తిన్నగా వెళ్ళి ఊరి చివరనున్న పాడుబడిన బావిలోనికి దూకి ప్రాణత్యాగం చేసుకున్నాడు.

ఆనాటినుంచి ధనగుప్తుడి నలుగురు కుమారులకు ఐశ్వర్యం పొంద లయింది. వారు పట్టినదల్లా బంగారమే అయింది. వారివ్యాపారం దినదినాభివృద్ధిచెంది, పూర్వపు ఔన్నత్యాన్ని సంపాదించారు. తండ్రి యేమయ్యాడో, వారికి తెలియక పోయినా, లక్ష్మి మళ్లా వారిని కటాక్షించి నందుకు, ఎంతో పొంగి పోయ్యారు.

ఇంకెప్పుడూ ధనగుప్తుడు తిరిగి రానూలేదు. లక్ష్మీదేవి ధనగుప్తుడి యింటిలోనుంచి బయటకు వెళ్లనూ లేదు! ధనగుప్తుడు వచ్చేవరకు ఉంటానని లక్ష్మీదేవి మాట యిచ్చినందువల్ల అక్కడే స్థిరనివాసం యేర్పాటు చేసుకోవలసివచ్చింది!

కోమటివారి మూలపురుషుడైన ధనగుప్తుడి యింట లక్ష్మి అలా స్థిరనివాసం యేర్పరచుకున్నందువల్లనే యీనాటికీ, కోమటివారు లక్ష్మీపుత్రులై వర్తకమే ప్రధానవృత్తిగా చేసుకొని, భోగభాగ్యాలతో తులతూగుతున్నారు. ★